ఆకాశవాణి  : హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.04.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. చెప్పిన గడువులోగా రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకుంటే – తన రాజీనామాను స్పీకర్ కు సమర్పించాలని కోరుతూ బి.ఆర్.ఎస్ నాయకుడు హరీష్ రావు ఈ ఉదయం అమరవీరుల స్థూపం వద్ద తమ రాజీనామాను విలేఖర్లకు ఇచ్చారు.
2. రాష్ట్రంలో 17 లోక్ సభ స్థానాలకు, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి 890 మందికి పైగా అభ్యర్థులు సుమారు వెయ్యి 488 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.
3. EVM లలో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న అన్ని పిటీషన్లను సుప్రీంకోర్టు ఈరోజు తిరస్కరించింది.
4. లోక్ సభ ఎన్నికల్లో ఇవాళ రెండవ విడత పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది.

REVANTH REDDY

ఆగస్టు 15 లోగా రైతుల 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి  తీరతానని హరీష్ రావు తన రాజీనామా లేఖను సిద్దంగా ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారిస్పష్టం చేశారు. మాజీ మంత్రి , సిద్దిపేట శాసన సభ్యుడు హరీష్ రావు సవాల్ ను స్వీకరిస్తున్నానని ఆయన చెప్పారు.  ఈరోజు ఆయన హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా  కార్యకర్తలతో సమావేశం అయ్యారు.  హరీష్ రావు స్పీకర్ ఫార్మాట్ లో కాకుండా సీస పద్యంలాగా  తన రాజీనామా లేఖను రాసుకొచ్చారని ముఖ్యమంత్రి ఎద్దేవా  చేశారు. రైతులకు రుణ మాఫీ చేయకపోతే మాకు అధికారం ఎందుకని రేవంత్ రెడ్డి అన్నారు.

MURTHY CNE

HARISH RAO GUN PARK

మరోపక్క ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని సిద్దిపేట శాసన సభ్యుడు, బీఆర్ ఎస్ నాయకుడు  హరీష్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఇచ్చిన సవాల్ ను స్వీకరిస్తూ ఆయన తన  రాజీవనామా లేఖతో ఈ ఉదయం గన్ పార్క్ వద్ద అమర వీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఆగస్టు 15 లోగా  రాష్ట్ర ప్రభుత్వం  2 లక్షల రూపాయల  రైతు రుణమాఫీ , ఆరు గ్యారంటీలు అమలు చేయాలని  ముఖ్యమంత్రిని మరోసారి డిమాండ్ చేశారు.  ముఖ్యమంత్రి  ఇచ్చిన హామీలను అమలు చేస్తే తన రాజీనామా పత్రాన్ని స్పీకర్ కు ఇవ్వాలని ...హమీలు అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్ కు ఇవ్వాలని  హరీష్ రావు కోరారు.

MURTHY CNE

TS NOMINATIONS

రాష్ట్రంలోని 17 లోకసభ స్థానాలకు సాధారణ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అ సెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో నామినేషన్ల దాఖలుకు గడువు నిన్నటితో ముగిసింది. ఈ నెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా చివరిరోజైన  నిన్నటికి

17 లోక్‌సభ స్థానాల పరిధిలో మొత్తం 890 మందికి పైగా అభ్యర్థులు 1 వెయ్యి 488 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇక కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి 24 మంది అభ్యర్థులు మొత్తం 50 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. మల్కాజ్ గిరి లోక్ సభ నియోజక వర్గానికి అత్యధికంగా 151 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా..... నల్గోండలో 114 మంది భువనగిరి లోక సభ స్దానానికి 103 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆదిలాబాద్లో అతి తక్కువగా 23 మంది మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. ఈ రోజు నామినేషన్లు పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహారణకు గడువు సోమవారం 29వ తేదీతో ముగుస్తుంది. మే 13న పోలింగ్ నిర్వహించి తెలంగాణతో సహా దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో పోలైన ఓట్లను జూన్ 4న లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.

DESK-MSL

పెద్దపల్లి ప్రొఫైల్

తెలంగాణలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో నియజక వర్గాల సమాచార ధారావాహికలో ఇప్పుడు పెద్దపల్లి నియోజకవర్గం గురించి తెలుసుకుందాం.

పెద్దపల్లి లోక్ సభ SC రిజర్వ్ డ్ నియోజక వర్గం. ఈ నియోజక వర్గం పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల్ జిల్లాల్లో వ్యాపించి ఉంది. ఇందులోని ధర్మపురి, చెన్నూరు, బెల్లంపల్లి శాసనసభ సెగ్మెంట్లు SC రిజర్వ్ స్థానాలు కాగా మిగిలిన నాలుగూ, --రామగుండం, పెద్దపల్లి, మంథని, మంచిర్యాల జనరల్ సెగ్మెంట్లు ఉన్నాయి. పెద్ద పల్లి లోక్ సభ నియోజక వర్గంలోని దాదాపు 16 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. నియోజకవర్గంలో నెలకొన్న తాజా పరిస్థితులపై మా విలేకరి సంపత్ కుమార్ నివేదిక అందిస్తారు:

Voicecast:

సింగరేణి బొగ్గు గనులు, NTPC రామగుండం , RFCL లాంటి పలు సంస్థలు ఉన్న పెద్దపల్లి – నియోజకవర్గం లో ఉద్యోగులు, కార్మికులు ఉన్నారు. చెన్నూరు శాసనసభ్యులు జి వివేక్

కుమారుడు గడ్డం వంశీ కృష్ణ ను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించగా, ఇటీవలే కాంగ్రెస్ నుంచి వచ్చి చేరిన గోమాస శ్రీనివాస్ కు BJP టికెట్ ఇచ్చింది. BRS సీనియర్ నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇక్కడి నుంచే పోటీ చేస్తున్నారు. మూడు ప్రధాన పార్టీలనుంచీ బలమైన అభ్యర్థులు పోటీలో ఉండటంతో పెద్దపల్లిలో త్రిముఖ పోటీ నెలకొంది. మూడు పార్టీల అభ్యర్థులూ, స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. గత ఏడాది శాసనసభ ఎన్నికల్లో పెద్దపల్లి పరిధిలోని మొత్తం 7 శాసన సభ స్థానాలనూ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. BRS అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సింగరేణి గనులు, గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. BJP అభ్యర్థి శ్రీనివాస్ తమ పార్టీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ, నరేంద్రమోదీని మరోసారి గెలిపించాలని కోరుతున్నారు.

PTC, సంపత్ కుమార్

VICE PRESIDENT TOUR TRAFFIC DIVERSION

ఉపరాష్ట్రపతి జనదీప్ ధన్ ఖడ్ ఈ రోజు హైదరాబాద్ వస్తున్నారు. ఐటీ కారిడార్ లో జరిగే ఒక కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి పాల్గొంటారు. ఈసందర్భంగా ఐటీ కారిడార్ లో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆఙ్క్షలు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు.

DESK

SUPREME COURT VV PAT SLIPS

EVM ల్లో నమోదైన ఓట్లతో 100 శాతం వీవీప్యాట్ల స్లిప్పులను సరిపోల్చి లెక్కించాలన్న అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఎన్నికల కౌంటింగ్ సమయంలో EVM ఓట్లతో వీవీప్యాట్ స్లిప్‌లను క్రాస్ వెరిఫై చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిపి తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం నేడు తీర్పు వెలువరించింది. ఎన్నికలను తిరిగి బ్యాలెట్ పేపర్లలో నిర్వహించాలని దాఖలైన పిటిషన్లను కూడా జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం కొట్టేసింది. DESK

SECOND PHASE ELECTION

లోక్ సభ ఎన్నికల్లో ఇవాళ రెండవ విడత పోలింగ్ చురుకుగా జరుగుతుంది 12 రాష్ట్రాలు జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంలోని 88 నియోజకవర్గాల్లో ఈవేళ పోలింగ్ జరుగుతుంది వీటిల్లో కేరళలో 20 స్థానాలు కర్ణాటకలో 14 రాజస్థాన్లో 13 ఉత్తర్ ప్రదేశ్ మహారాష్ట్రలో చలో 8 మధ్యప్రదేశ్లో ఆరు అస్సాం బీహార్ లో 5 పశ్చిమ బెంగాల్ ఛత్తీస్గఢ్లో చలో మూడు మణిపూర్ త్రిపుర జమ్మూ కాశ్మీర్లో తలొక స్థానం ఉన్నాయి. మధ్యప్రదేశ్ లోని బేతుల్ ఎస్టీ నియోజకవర్గంలో రెండో విడతలో పోలింగ్ జరగవలసి ఉండగా బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి మరణం కారణంగా ఎన్నిక మూడో విడతకు వాయిదా పడింది. అనేక ఓటింగ్ కేంద్రాల్లో ఈ ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.

ఎన్.ఎస్.డి.

GRADUATE MLC ELECTIONS

ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మే 27వ తేదీన పోలింగ్ నిర్వహించే ఈ ఉప ఎన్నికకు సంబంధించి మే 2వ తేదీన నోటిఫికేషన్ జారీ కానుంది. మే 2 నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించి, అదే నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు.. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతను ప్రకటిస్తారు... ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో దీంతో ఈ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

PTC NLG

KALESWARAM COMMISSION

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై అవసరమైతే బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావునూ పిలిచి సమాచారం తీస్కుంటామని విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ అన్నారు. ఆయన నిన్న హైదరాబాద్ లో కమీషన్ కార్యాలయంలో విచారణ ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.... విచారణ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, ప్రజల ... నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా కాళేశ్వరం ప్రాజెక్టుపై తమ సలహాలు, సమాచారం అందించవచ్చని.... ప్రభుత్వం నిన్న విడుదల చేసిన నోటిఫికేషన్లో పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నిర్మాణ, నాణ్యత, నిర్వహణ లోపాలను వెలికితీసి బాధ్యులను గుర్తించేలా కమిషన్ను నియమించినట్లు ఆ నోటిఫికేషన్లో పేర్కొన్నారు. మూడు బ్యారేజీల నిర్మాణంలోని నిధుల దుర్వినియోగంపైనా కమిషన్ విచారణ చేస్తున్నది.

DESK

JGL NAKA BANDI

అసాంఘిక కార్యకలాపాలను,అనుమానిత వ్యక్తులను కట్టడి చేసేందుకే జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నాకా బందీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిన్న నిర్వహించిన తనిఖీల్లో నెంబర్ ప్లేట్స్ లేని 138 వాహనాలను జప్తు చేయడంతో పాటు 3 లక్షల ,91, వేల రూపాయలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోకి వచ్చే అన్ని రహదారులలో పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ముమ్మర తనిఖీలు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

PTC JGL

BJP JP NADDA TOUR

భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈనెల 29న తెలంగాణలో పర్యటించనున్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం ఉదయం 10 గంటలకు కొత్తగూడెం, మధ్యాహ్నం 12 గంటలకు మహబూబాబాద్ ల్లో నిర్వహించే

బహిరంగసభల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం మల్కాజ్‌గిరిలో నిర్వహించే రోడ్డు షోలో జేపీ నడ్డా పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు.

DESK

HEAT WAVES

తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత కొనసాగుతున్నది. ఇరు రాష్ట్రాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటేశాయి. దీంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజుల్లో రామగుండం, భద్రచాలం పరిధిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని, వృద్ధులు గర్భిణీలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక రేపు తెలంగాణలో పలు చోట్ల తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది.

DESK